శుక్రవారం । తెలంగాణ
22 మే 2026

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

పెబ్బేరు మున్సిపాలిటీలో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి

పెబ్బేరు, మే 21 (నినాదం):
భారత మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ 35వ వర్ధంతిని పురస్కరించుకొని పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలో గురువారం ఘనంగా నివాళులర్పించారు. పట్టణంలోని ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన రాజీవ్ గాంధీ చిత్రపటానికి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్, మాట్లాడుతూ దేశంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానానికి నాంది పలికిన దూరదృష్టి కలిగిన యువనేత రాజీవ్ గాంధీ అని కొనియాడారు. పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేస్తూ 73వ రాజ్యాంగ సవరణ తీసుకువచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందని పేర్కొన్నారు. యువతకు 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించి, టెలికాం, కంప్యూటర్ విప్లవాలకు శ్రీకారం చుట్టిన మహనీయుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం రెండు నిమిషాల పాటు మౌనం పాటించి రాజీవ్ గాంధీకి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇల్లందు బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం నమోదు ఇన్చార్జిగా చాడ కిషన్ రెడ్డి

ఇల్లందు మే 21 (నినాదం) :
బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు డిజిటల్ ప్రక్రియలో భాగంగా 119 నియోజక వర్గాలకు ఇంచార్జీలను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రకటించగా,ఇల్లందు నియోజకవర్గ సభ్యత్వ నమోదు కోసం ఇంచార్జ్ గా బిఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రెటరీ చాడ కిషన్ రెడ్డిని నియమించి నట్లు స్థానిక పార్టీ నాయకులు గురువారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు అదేవిధంగా ఇల్లందు చెందిన దిండిగాల రాజేందర్ ను పినపాక నియోజకవర్గం బి ఆర్ ఎస్ సభ్యత్వ నమోదు ఇన్చార్జిగా నియమించినట్లు తెలిపారు

వీధి నాటకాలను ప్రోత్సహిద్దాం
సహాయం అందజేసిన సర్పంచ్ దోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి

కల్వకుర్తి మే 21 (నినాదం)
గ్రామీణ ప్రాంతాల్లో మరుగున పడుతున్న వీధినాటకలను ప్రోత్సహిద్దామని సర్పంచ్ దోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి అన్నారు.తలకొండ పల్లి మండలం పడకల్ గ్రామంలో కళా నాట్య బృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న బలి చక్రవర్తి బయల్ నాటకానికి 30 వేల రూపాయలు తన వంతుగా విరాళం అందజేసిన సర్పంచ్ దోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సంస్కృతి, సంప్రదాయాలు, కళాపోషణ అంతరించిపోకుండా ఉండేందుకు గ్రామీణ ప్రాంతాలలో కనుమరుగవుతున్న వీధి నాటకాలను కాపాడుకోవాలని తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని సర్పంచ్ సునీత ప్రభాకర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో , కళా నాట్యమండలి బృందం తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణనంది పురస్కార గ్రహీత మందాను సత్కరించిన ఆకుల గాంధీ

ఖమ్మం, మే 21(నినాదం):
ఖమ్మం నగర వాస్తవ్యులు,ప్రముఖ సామాజిక సేవకులు, తెలంగాణ మలిదశ ఉద్యమ కారులు, పాత్రికేయులు మందా వెంకటేశ్వర్లను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి స్వర్ణనంది పురస్కారం అందించి గౌరవించింది.ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలే ఐడియాలజీ సొసైటీ ప్రాంగణంలో వెంకటేశ్వర్లు-సుశీల దంపతులను పలువురు ప్రముఖులు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి మున్నూరుకాపు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ అతిథిగా హాజరై వెంకటేశ్వర్లు-సుశీల దంపతులను శాలువాతో సన్మానించి జ్ఞాపికను ప్రదానం చేసి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని వెంకటేశ్వర్లు సన్నిహితులు పెల్లూరి విజయ్ కుమార్,కత్తి నెహ్రూ,పమ్మి రవి,ఫాగి వెంకన్న,పద్మాచారి తదితరులు నిర్వహించగా, వివిధ ప్రజా సంఘాల నాయకులు,తెలంగాణ ఉద్యమకారులు, కళాకారులు,గాయకులు పాల్గొన్నారు.



అక్రమంగా చెరువు మట్టి తరలింపు తిరగబడ్డ రైతులు

- ఏదేచ్ఛగా చెరువు మట్టి ఇటుక బట్టికి తరలింపు
- ప్రజాపాలలో ఉన్నామా లేక నియంతల పాలనలో ఉన్నామా
- చూస్తూ ఊరుకోం అంటున్న గ్రామ రైతులు

గద్వాల బ్యూరో మే 21 (నినాదం)
జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గశీ అయిజ మండల కేంద్రంలో బింగిదొడ్డి గ్రామ శివారుకి చెందిన చెరువు మట్టిని గత 15 రోజుల నుంచి కొంతమంది ప్రజాప్రతినిధులు తమ స్వార్థపూరిత లాభం కోసం చెరువుల మట్టిని తరలిస్తున్నారని బింగిదొడ్డి గ్రామానికి మహిళలు, రైతులు ఆందోళన వ్యక్తం చేస్తూ అక్రమంగా మట్టిని తరలిస్తున్న వారిని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ మా గ్రామానికి సంబంధించిన చెరువులో మట్టిని కొంతమంది ప్రజాప్రతినిధులు అక్రమంగా తరలిస్తే ఊరుకోమని, హెచ్చరించారు మైనింగ్ అధికారులు పర్మిషన్లు ఇస్తున్నారు తప్ప దేని కోసము మట్టిని తరలిస్తున్నారు అనేది పర్యవేక్షణ లేదని మండిపడ్డారు. ఎన్నింటికి, ఒక్కరోజుకు ఎన్ని ట్రాక్టర్లకు పర్మిషన్ లు ఇచ్చాము ఎన్ని ట్రిప్ లు వేయాలి అనేది ఏం మాత్రం పట్టించుకోరు అధికారుల పనితీరు ఇంతేనా అంటూ ప్రశ్నిస్తున్నారు. మట్టి తరలిస్తున్న చోట కనీసం ఒక్క అధికారి కూడా ఉండదు అక్రమ మైనింగ్ దారులు ఆడింది ఆట పాడింది పాటగా ఎన్ని ట్రిప్పులైన వేసుకోవచ్చు ఎవరికైనా అమ్ముకోవచ్చు, మమ్మల్ని అడిగేది ఎవడంటూ బహిరంగంగానే మాట్లాడుతున్నారు అని ఆవేదన చెందారు. ప్రభుత్వ అధికారుల తీరు దొంగకు తాళాలు ఇచ్చినట్లుగా ఉందని గ్రామస్తులు ప్రజలు ఎద్దేవా చేస్తున్నారు. ఇంతకీ మనం ప్రజా పాలనలోనే ఉన్నామా లేక నియంతల పాలనలో ఉన్నామా అంటూ మహిళలు గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. కావున ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, మట్టిని తరలించేందుకు పర్మిషన్ ఇచ్చిన మైనింగ్ అధికారులు రైతులపై సానుభూతి ఉంచి అక్రమంగా చెరువు మట్టిని తరలిస్తున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటూ, అనుమతి ఇచ్చిన మైనింగ్ అధికారులు పర్మిషన్ ఇచ్చిన పత్రాన్ని ఉపసంహరించుకోవాలని మహిళలు, రైతులు కోరారు,

చనిపోయిన వారి పేరు మిద రేషన్..
అధికారులు కళ్లుండి కబోదులా?

నేలకొండపల్లి మండలంలో డీలర్ల తీరుపై ప్రజల ఆగ్రహం



పాలేరు మే 21(నినాదం)
నేలకొండపల్లి మండలంలో గ్రామలలో చనిపోయిన వారి పేర్లు రేషన్ కార్డుల్లో కొనసాగుతూనే నెలనెలా రేషన్ డ్రా అవుతున్నాయని నేలకొండపల్లి మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారులు కళ్ లుండి కబోదుల్లా చూస్తున్నారని మండిపడుతున్నారు... మండలంలోని కొన్ని గ్రామాల్లో ఏళ్ల క్రితం చనిపోయిన వారి పేర్లు ఇంకా కార్డుల్లోనే ఉన్నాయని స్పష్టమైన ఆధారాలు ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు. కొంతమంది రేషన్ డీలర్లు తెలిసిన వాళ్లు చనిపోతే వెంటనే పేర్లు డిలీట్ చేస్తున్నారు. మరికొందరి పేర్లను మాత్రం కావాలనే అలాగే ఉంచుతున్నారు, అని పేరు చెప్పడానికి ఇష్టపడని ఓ గ్రామస్తుడు తెలిపాడు. చనిపోయిన వారి పేరుతో వస్తున్న రేషన్ ఎటు పోతున్నాయని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. డీలర్ల చేతివాటం లేకుండా ఇది జరిగే పని కాదు. కొందరు డీలర్లు దీన్ని బ్లాక్‌లో అమ్ముకుంటున్నారు" అని ఆరోపణలు వినిపిస్తున్నాయి. రేషన్ అధికారులు వెంటనే మండలంలోని అన్ని గ్రామాల్లో కార్డులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు. చనిపోయిన వారి పేర్లను వెంటనే తొలగించి, తప్పు చేసిన డీలర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. గ్రామసభ పెట్టి కార్డులు వెరిఫై చేస్తే అన్ని బండారం బయటపడుతుంది" అని యువకులు అంటున్నారు.ఈ విషయంపై మండల ఎం ఆర్ ఓ అధికారిని వివరణ కోరగా, ఫిర్యాదులు వచ్చిన మాట వాస్తవమే. గ్రామాల వారీగా విచారణ చేపడతాం. చనిపోయిన వారి పేర్లు ఉంటే వెంటనే తొలగిస్తాం. డీలర్ల తప్పు తేలితే లైసెన్సులు రద్దు చేస్తాం" అని తెలిపారు.

1.77కోట్లతో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే



ఇల్లందు, మే 21 (నినాదం) :
మండలం పర్యటనలో భాగంగా రూ 1.77 కోట్ల తో నిర్మించిన, నిర్మించ తలపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభోత్సవాలు శంకుస్థాపన చేశారు. గురువారం సుదిమళ్ల గ్రామంలో 1కోటి రూపాయల వ్యయంతో నిర్మించ తలపెట్టిన గ్రామ శివారు నుండి పంట పొలాలకు వెళ్ళే గ్రావెల్ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసి,మహిళ స్వయం సంఘాలకు ప్రజా ప్రభుత్వం 30లక్షల రూపాయల వ్యయంతో రాఘబో యిన గూడెం గ్రామ పంచాయితి కొత్తగూ పు గ్రామంలో నిర్మిస్తున్న స్త్రీ శక్తి భవనం నిర్మాణానికి శంకుస్థాపన, భూమి పుజా చేశారు.ఒడ్డుగూడెం గ్రామ పంచాయితి రూ 20లక్షల రూపాయల నిర్మించ తలపెట్టిన అంతర్గత సిసి రోడ్లకు శంకుస్థాపన, మామిడిగుండాల గ్రామ పంచాయితి పరిధిలోని సువర్ణపురం గ్రామం లో రూ 6లక్షల రూపాయల వ్యయంతో గ్రామ శివారు నుండి పంట పొలాలకు వెళ్ళు గ్రావెల్ రోడ్డునిర్మాణానికి శంకుస్థాపన, మెడికుంట గ్రామంలో రూ. 21లక్షల రూపా యల వ్యయంతో నిర్మించిన అంతర్గత సిసిరోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా అమలు చేస్తూ ముందుకు వెళ్తున్నారన్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు పనులను చూసి ఓర్వలేక ప్రతిపక్షం తప్పుడు ఆరు కొలిచేస్తున్నారని ప్రజలు వారి మాటలు నమ్మొద్దు అన్నారు.
ఈ కార్యక్రమం లో ఇల్లందు మండల పార్టీ అధ్యక్షులు మండల రాంమహేష్, సొసైటి చైర్మెన్ మెట్ల క్రిష్ణ,ఇల్లందు పురపాలకం వైస్ చైర్మెన్ పెండేల రాజు,సొసైటి డైరెక్టర్ కునుసోత్ రాము,దిశ కమిటి సభ్యురాలు బానోత్ శారద, సర్పంచుల సంఘం అధ్యక్షురాలు పాయం స్వాతి, ఇల్లందు పురపాలకం కొ ఆప్షన్ సభ్యులు మడుగు సాంబమూర్తి, సర్పంచులు వల్లాల మంగమ్మ, మెచ్చా సాయ మ్మ, పాయం లలిత, ఈసాల సురేష్, కుంజా సుగనయ్య, ఎట్టి రమణ, బోడా కిషోర్, మాజీ ఆత్మకమిటి చైర్మెన్ మూతి క్రిష్ణ, నాయకులు పూనెం సురేందర్,తాటి భిక్షం, కాకటి భార్గవ్,కల్తీ పద్మ, జానీ,అరెం కిరణ్, ప్రసన్న కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

నూతన మార్కెట్ గదుల్లోనే వ్యాపారం సాగాలి

ఎమ్మెల్యే కోరం కనకయ్య



ఇల్లందు మే 21 (నినాదం) :
నూతనంగా నిర్మించిన మోడల్ మార్కెట్ లోని అన్ని రకాల కూరగాయల వ్యాపార కార్యకలాపాలు కొనసాగించాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య చిరు వ్యాపారులకు సూచించారు. మార్కెట్లో గదుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఇల్లందు మున్సిపల్ పరిధిలోని పరిధిలోని 17,18 వార్డులలో గల మర్వాడీ పంక్షన్ హల్ లో మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ అధ్యక్షతన గురువారం ఏర్పాటు చేసిన చిరు వ్యాపారుల సమీక్ష సమావేశంలో పాల్గొని చిరు వ్యాపారులందరికి నూతనంగా నిర్మించిన మార్కెట్ గదుల తాళాలను వ్యాపారులకు ఎమ్మెల్యే కోరం కనకయ్య అందజేశారు. ఈ అనంతరం ఆయన మాట్లాడుతూ, గతంలోని ఎమ్మెల్యేగా పనిచేసిన కాలంలో మోడల్ మార్కెట్ నిర్మాణానికి బీజం వేసింది నేనే అన్నారు. మార్కెట్ కి సంబంధించిన అన్ని రకాల కార్యకలాపాలు ఇక్కడినుండే కొనసాగాలని, గతంలో కరోనా సమయంలో గోవింద్ సెంటర్లు ఏర్పాటు చేసిన మార్కెట్ ను సైతం ఇక్కడ నూతన మార్కెట్ గదుల వద్దకు తరలించాలని అక్కడ వ్యాపారస్తులకు మున్సిపల్ అధికారులకు సూచించారు. పాత మార్కెట్ స్థలాన్ని వినియోగదారుల పార్కింగ్ స్థలంగా ఉపయోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మున్సిపల్ చైర్మెన్ దొడ్డా కిరణ్ మిత్ర , వైస్ చైర్మెన్ పెండేల రాజు, కొఆప్షన్ మెంబర్ మడుగు సాంబమూర్తి, హసీనా,ఇల్లందు టౌన్, మం డలం అధ్యక్షులు బోళ్ళ సూర్యం, మండల రాంమహేష్,కౌన్సలర్స్ సైదిమియా, అజ్మీర వంశీ, చిల్లా విజయ భారతి, మెరుగు కార్తీక్, సోని భాయ్ కోరి, నీరుదు ఉపేంద్ర, జాఫర్,నీలపు రమేష్, కొర్లపాటి కిరణ్,పాటోలు స్వాతి, శనిగరపు శ్రుతి, వ్యాపారస్థులు తదితరులు పాల్గొన్నారు

పేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్

చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పామేన భీమ్ భరత్..

చేవెళ్ల మే 21(నినాదం):-
ముఖ్యమంత్రి సహాయ నిధి ఆపదలో ఉన్న నిరుపేదలకు ఒక పెద్ద వరం లాంటిదని, ప్రాణాంతక వ్యాధుల వైద్య చికిత్సలకు, ప్రమాదాలకు గురైనప్పుడు ఆర్థికంగా సహాయం అందించడానికి ఆసుపత్రి ఖర్చులు భరించలేని వారికి సీఎం సహాయ నిధి ద్వారా అపత్కాలంలో ఉన్న పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా లభిస్తుంది. అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ లేదా కార్పొరేట్ ఆసుపత్రులలో ఖరీదైన వైద్యం చేసుకుని ప్రాణాలను కాపాడుకోవచ్చు అని చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పామేన భీమ్ భరత్ అన్నారు.. గురువారం చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండలం అజీజ్ నగర్ లొని స్వగృహంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి (సిఎంఆర్ఎఫ్) సహాయ నిధి, తెలంగాణ రాష్ట్ర సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆధ్వర్యం లో మంజూరు అయిన చెక్కులను, చేవెళ్ళ శంకర్ పల్లి, నవాబ్ పెట్, మొయినాబాద్, షాబాద్ మండలాల సంబంధించిన చెక్కులు లబ్ధిదారులకు చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పామేన భీమ్ భరత్ అందజేశారు..ఈ సందర్భంగా వారు మాట్లడుతూ అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజురైన ఆర్థిక సహాయం పేదల వరం అని తెలిపారు. వేలాది మంది పేద, మధ్య తరగతి ప్రజలకు యేటా సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూతనందించడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలో వందలాది మంది పేదలకు వైద్య సేవల కోసం సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందించినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్ మొయినాబాద్ మండలం అధ్యక్షులు మాణయ్య, సర్పంచ్ రాములు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ రెడ్డి బద్రప్ప కంజర్ల భాస్కర్ , గణేష్ గౌడ్ మినజుద్దీన్ సుధాకర్ గౌడ్ మల్లేష్ , దయానంద గౌడ్ చిలుకూరు ఆంద్రూ, కౌన్సిలర్ విక్రమ్ రెడ్డి బాకరం మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి హిమాయత్ నగర్ రవిసురేష్ అమ్డాపూర్ , మల్లేష్ ఎన్కేపల్లి , బిక్షపతి విక్రమ్ రెడ్డి గన్నెపగ నర్సింగ్ రావు చంద్ర శేఖర్ శంకర్ గౌడ్ , రాజేందర్ యాదవ్ శ్రీనివాస్ రామ్ రెడ్డి చిలుకూరు రాజు , మైసయ్య నవాబ్ పెట్ శేఖర్ జయరాం రెడ్డి , చిలుకూరు కుమార్ ధనరాజ్ , చించల్ పెట్ పాండు రంగా రెడ్డి,మద్దూరు సర్పంచ్ రాజు నాయక్ , కొమరబండ సుభాష్ చంద్రబోస్, నాగిరెడ్డి గూడ సర్పంచ్ సంజీవ రెడ్డి , అంతప్పగూడ పెంటయ్య , తదితరులు పాల్గొన్నారు..

విద్యుత్ తీగలు తగిలి రెండు పాడి గేదెలు మృతి

కమలాపూర్ మే 21 (నినాదం)
మండలంలోని గూనిపర్తి గ్రామానికి చెందిన దిడ్డి తిరుపతి కి చెందిన పాడి గేదెలు విద్యుత్ స్తంభం వైరు తగిలి మృతి చెందాయని తిరుపతి తెలిపారు.

గురువారం పాడి గేదెలు పచ్చి గడ్డి మేతకు కోసం వెళ్లగా బతుకమ్మ వాగు వద్ద విద్యుత్ స్తంభం వైరు తెగి గేదెలకు తగిలి మృతి చెందాయన్నారు. రెండు పాడి గేదెలు మృతి చెందగా రూ.2 లక్షలు నష్టం వాటిల్లిందని ఆవేదనవ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరారు.



ఆర్టీసీ చైర్మన్‌ని కలిసిన కృష్ణారావు..

పాలేరు మే 21(నినాదం)
కోదాడ శాసనసభ్యులు ఉత్తమ పద్మావతి రాష్ట్ర ఆర్టీసీ సంస్థ చైర్మన్ గా నియమించిన సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. హైద్రాబాద్ లోని తన నివాసంలో గురువారం చైర్మన్ పద్మావతి ని మోటాపురం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం మాజీ డైరెక్టర్ రావెళ్ల కృష్ణారావు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి పదవులు మరెన్నో పొందాలని ఆకాంక్షించారు. ఆయన వెంట పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఎన్సిఈఆర్టీ పాఠ్య పుస్తకం రచయితగా శ్రీ రామ మంగాపురం వాసి

పాలేరు మే 21(నినాదం)
ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం శ్రీ రామ మంగపురానికి చెందిన భూక్యా రాజాబాబు ఆంధ్రప్రదేశ్ లో సాధారణ ఉపాధ్యాయునిగా సెలక్టయి కొన్నేళ్ళు ఉపాధ్యాయ విద్యా శిక్షణ కళాశాలలో అధ్యాపకులుగా పనిచేసి గత రెండు సంవత్సరాలు గా ఆంధ్రప్రదేశ్ లోని రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ (సీర్ట్)లో తెలుగు అధ్యాపకులుగా పనిచేస్తూ గత రెండు సంవత్సరాలుగా పాఠ్యపుస్తకాలు అనేక మార్పులు చేశారు. ఆరో తరగతి విద్యార్థులకు సంసిద్ధత కార్యాచరణ ఉపాధ్యాయులకు కరదీపికలను తయారుచేసి' ఉపాధ్యాయు లకు శిక్షణ తరగతులు నిర్వహించారు. చాగంటి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విలువల విద్య' పేరుతో పుస్తకాలకు కోఆర్డినేటర్ గా పనిచేశారు. ప్రస్తుతం ఢిల్లీలోని జాతీయ విద్యా పరిశోధన శిక్షణ సంస్థ (న్సరట్) నందు ఆరవ తరగతి తెలుగు పాఠ్య పుస్తక రచయితగా నియమింపబడ్డారు. మారుమూల మంగాపురం తండా వాసి ఢిల్లీ లో జాతీయ స్థాయి లో గుర్తింపు తెచ్చిన రాజబాబు ను గ్రామస్తులు అభినందించారు.



రాజీవ్ గాంధీ వర్ధంతి..

పాలేరు మే 21(నినాదం)
నేలకొండపల్లి రాజీవ్ గాంధీ వర్ధంతి పొట్టి శ్రీరాములు సెంటర్లో ఘనంగా నిర్వహించారు అనంతరం పులిహోర పంపిణీ చేశారు ఈ కార్యక్రమం బాబు రెడ్డి అధ్యక్ష నిర్వహించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు మాజీ చైర్మన్ శాఖమూడి రమేష్ ఏగినాటి లక్ష నరసయ్య ఆరు కట్ల గురవయ్య బొడ్డు బొందయ్య రాయపూడి నవీన్ నెల్లూరు భద్రయ్య మైసా శంకర్ దండ పుల్లయ్య పసుపులేటి ఉపేందర్ బచ్చలకూరి నాగరాజు సుభాన్ అయితన బోయిన శ్రీనివాస్ కూరాకుల నాగేశ్వరావు గోపి ఉపేందర్ మోర మల్లయ్య కైలాసం వెంకటేశ్వర్లు ఎస్కే కాజా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



మొక్కజొన్న కొనుగోలుపై వినతిపత్రం

పాలేరు మే 21(నినాదం)
భారతీయ జనతా పార్టీ నేలకొండపల్లి మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో నేలకొండపల్లి తహసీల్దార్ కి రాష్ట్రంలో ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లో నెలకొన్న తీవ్ర జాప్యం, మౌలిక వసతుల లేమి, తరుగు తేమ పేరుతో జరుగుతున్న దోపిడీని అరికట్టి, యుద్ధప్రాతి పదికన రాష్ట్ర ప్రభుత్వం కొనుగోళ్లు చేపట్టాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మల్లే బోయిన గోవిందరావు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు పుట్టా సత్యనారాయణ మండల నాయకులు సయ్యద్ మోహినుద్దీన్ , కందరబోయిన గోపి తదితరులు పాల్గొన్నారు.



రాజీవ్ గాంధీ ఆశయాలే మార్గదర్శకం

భీమదేవరపల్లి మే 21 (నినాదం):
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ అంబేద్కర్ కూడలిలో మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బుధవారం ఘనంగా నివాళులర్పించారు. రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటిస్తూ ఆయన దేశానికి అందించిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ యువతకు 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించడం ద్వారా ప్రజాస్వామ్యానికి కొత్త ఊపిరి పోశారని పేర్కొన్నారు. గ్రామీణాభివృద్ధికి పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయడంలో ఆయన పాత్ర విశేషమని కొనియాడారు. టెలికాం, కంప్యూటర్ రంగాల్లో రాజీవ్ గాంధీ తీసుకొచ్చిన సంస్కరణలే నేటి డిజిటల్ భారతానికి పునాది అయ్యాయని తెలిపారు. దేశ అభివృద్ధి కోసం రాజీవ్ గాంధీ కలలు కన్న ఆధునిక భారత నిర్మాణాన్ని కొనసాగించడం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త బాధ్యత అని నాయకులు అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం కట్టుబడి పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

శుక్రవారం । తెలంగాణ
22 మే 2026

నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

కొత్త ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు.

మధిర, మే 21 (నినాదం):
మధిర మండల పరిధిలోని నాగవరప్పాడు గ్రామంలో గత కొంతకాలంగా లో వోల్టేజితో ఇబ్బంది పడుతున్న ప్రజలకు ఈ వేసవిలో ఉపశమనం లభించింది. విద్యుత్ శాఖ అధికారులు నాగవరప్పాడు గ్రామంలో సర్పంచ్ భీమబోయిన ఈశ్వరమ్మ విజ్ఞప్తి మేరకు 11 కె.వి ట్రాన్స్ఫార్మర్ అమర్చి లో వోల్టేజ్ సమస్యకు చెక్ పెట్టారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు విద్యుత్ శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

బాల్కొండ లో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

ఆర్మూర్ మే 21(నినాదం):
నవ భారత నిర్మాత, యువతకు స్ఫూర్తి ప్రదాత, భారతరత్న, మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం రోజున నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, బాల్కొండ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు, గ్రామ శాఖ అధ్యక్షుడు సంజీవ్ గౌడ్, మండల కాంగ్రెస్ నాయకులుస్వర్గీయ రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన దేశం కోసం ప్రాణాలు సైతం ఇచ్చారని ఆయన చేసిన సేవలు కొనియాడారు. ఈకార్యక్రమంలో డీసీసీ కార్యదర్శి మహమ్మద్ యూనిస్,ఉప సర్పంచి గాండ్ల రాజేందర్,మాజీ ఉపసర్పంచి షేక్ వాహబ్,వార్డు సభ్యులు పుల్లాయి నవీన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం రవి, సయ్యద్ రియాజ్ అలీ, నల్లూరి హరికృష్ణ,మల్లేష్, యాదవ్,షేరు తదితరులు, పాల్గొన్నారు.

రామన్నపేట గ్రామంలో

బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండలంలోని రామన్నపేట గ్రామంలో గురువారం రోజున రామన్నపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ శాఖ ఆధ్వర్యంలో, కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు స్వర్గీయ దేశ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. దివంగత నేత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భారత ప్రధానిగా కొనసాగిన రాజీవ్ గాంధీ హయాంలో యువతకు ఓటు హక్కు కంప్యూటర్ విధానం, ఎన్నో నూతన సంవత్సరములు చేపట్టి అమలు చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. భారతదేశ ప్రజలకు ఆయన చేసిన సేవలు, దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన మహనీయుడని వారు కొనియాడారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యులు మోహన్, మహేష్, శోభన్,శ్రీను, ఇంద్ర, ఇందిరమ్మ కమిటీ సభ్యులు డి.సుమన్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, తదితరులు, పాల్గొన్నారు.

అంతిమయాత్రలో పాల్గొన్న ఆవుల రాజు రెడ్డి

వెల్దుర్తి, మే 21 (నినాదం)
మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా హత్నూర మండలం దౌల్తాబాద్‌లో మహనీయుడి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నర్సాపురం మండలం లింగాపూర్ గ్రామంలోని జగ్గతండాలో నిర్వహించిన శ్రీ సంత్ సేవాలాల్ ఆలయ వార్షికోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అని తెలిపారు. అదేవిధంగా వెల్దుర్తి మండలం రామయపల్లి గ్రామంలో అనారోగ్యంతో, మరణించిన ఈరుంటి యశోద అంతిమ యాత్రలో పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

బుడోకాట్ కరాటే లో సాబా మహీన్ బంగారు పథకం..

హైదరాబాద్ ప్రతినిధి, మే 21 (నినాదం)

లయన్ బుడోకాట్ కరాటే ఇంటర్నేషనల్ ఇండియా మాస్టర్ బ్రౌన్ బెల్ట్ సాబా మహీన్ బంగారు పథకం సాధించింది. మే నెలలో పదో తేదీన మలేషియాలో జరిగిన అంతర్జాతీయ కరాటే పోటీల్లో బంగారు పథకం సాధించిన సాబా మహీన్ ను గురువారం కమాండో కరాటే మార్షల్ ఆర్ట్ అకాడమీ మాస్టర్ మీర్జా మహబూబ్ అలీ బేక్ మాస్టర్ షాహిన్ అబ్దుల్ బాకీ ఆధ్వర్యంలో శాల్వా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం క్రీడలకు మరింత సహకారం అందిస్తే మరిన్ని పథకాలు సాధిస్తామన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

కొడంగల్, మే 21(నినాదం)
కొడంగల్ పట్టణంలోని గాంధినగర్ లో రేషన్ డీలర్ విజయలక్ష్మి మృతి చెందిన విషయం తెలుసుకున్న రమాబాయి అంబేద్కర్ కమిటీ మహిళలు అంత్యక్రియలకు ఆర్థిక సాయం చేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. తోటి మహిళా అకాలమరణం తో మహిళలు కన్నీటి పర్యంతమయ్యారు. మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ సంఘాల నియోజకవర్గ అధ్యక్షుడు యు.రమేష్ బాబు, కో ఆప్షన్ మెంబర్ జి.రమేష్ బాబు,జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

జనగణన సర్వేలో తప్పుడు కుల

దృవీకరణకు ఆస్కారం ఇవ్వొద్దు

గద్వాల ప్రతినిధి మే 21 (నినాదం)

జోగులంబ గద్వాల జిల్లాలో కొందరు బీసీ కుర్మలు తప్పుడు మార్గం లో ఎస్సీ మదాసి, మాదరి కులధ్రువీకరణ పొందెందుకు ప్రయత్నిస్తున్నారు. అందుకోసం సర్వే అధికారుల పై ఒత్తిడి చెయ్యడంతో పాటు అక్కడక్కడా బెదిరింపుల కు పాల్పడుతున్నారని మా దృష్టికి రావడంతో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషాకు వినతిపత్రం సమర్పించడం జరిగింది అన్నారు. ముఖ్యం గా జోగులాంబ గద్వాల జిల్లాలో ఎస్సి మదాసి, మాదరి కుర్వలు లేరు, ఉన్నది బీసీ కుర్మ లే,అయితే కొంతమంది రాజకీయ లబ్ది కోసం మనం బీసీ కుర్మలం కాదు ఎస్సి మదాసి, మాదరి కుర్వలమంటూ బీసీ,ఎస్సి కులలో గందరగోళం సృష్టిస్తున్నారు.వీరు గత ఐదు, ఆరు సంవత్సరాలనుండి ఇలాంటి తప్పుడు ఆలోచన ధోరణి తో వారి ప్రయత్నాలు చేస్తున్నారు, ఇట్టి విషయం గురించి గత ఉమ్మడి జిల్లా కలెక్టర్ లు, గద్వాల జిల్లా కలెక్టర్లు పూర్తి స్థాయిలో విచారణ జరిపించి, గద్వాల జిల్లా లో ఎస్సి మదాసి, మాదారి కుర్వలు లేరంటు స్పష్టంగా ప్రభుత్వం కు రిపోర్ట్ చెయ్యడం జరిగింది ఇట్టి విషయాల ను పూర్తి ఆధారాల తో..... జిల్లా కలెక్టర్ గారికి వినతిపత్రం ను సమర్పించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమం, ఎం ఎస్ పి జిల్లా కన్వీనర్ ఎమ్మార్పీఎస్ జిల్లా మాజీ అధ్యక్షులు ఐజ రాజు మాదిగ,మాల మహానాడు రాష్ట్ర నాయకులు మాల శ్రీనివాస్లు ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ ఢమా నిటరింగ్ జిల్లా కమిటీ సభ్యులు కురుమన్న, ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా అధికార ప్రతినిధి గద్వాల అశోక్ మాదిగ,బి., వాల్మీకి బహుజన రాజ్య సమితి నాయకులు,మోషే మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి,కన్నా మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు, కేఎంఎస్ ఏసు కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ నాయకులు,రంజిత్ కుమార్ మాజీ ఉప సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు తిరుమలేష్ మాదిగ కళ కారుల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు తీర్పు వెంటనే అమలుపరచాలి

ఆర్మూర్ మే 21(నినాదం):

కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా చేపట్టిన కుల గణన, జనగణ సర్వేను వ్యతిరేకిస్తూ, సర్వేలో ఓ బీసీలకు వ్యతిరేకంగా వేసిన పిటిషన్ ను సుప్రీంకోర్టు బుధవారం రోజున కొట్టివేయడం జరిగింది, ఇది ఓబీసీల తొలి విజయమని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి మూర్తి అన్నారు. నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మెండోరా గ్రామంలో బీసీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సుప్రీంకోర్టు బీసీలకు అన్ని విధాలుగా న్యాయం జరిగేందుకు ఆలోచించి ఓబిల పక్షాన తీర్పునివ్వడం పట్ల దేశవ్యాప్తంగా, ముఖ్యంగా తెలంగాణలోని ప్రతి బీసీ సుప్రీంకోర్టు తీర్పు పట్ల హర్షాభిరేఖలు వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. కులగణపై నిర్ణయాన్ని వెల్లడించడం, జనగణలో కులాల లెక్కింపుకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం పట్ల, సంక్షేమ పథకాల అమలుకు కులగనలపై ప్రభుత్వం సరైన నిర్ణయం, తక్షణమే తీసుకుని ఈ సర్వేలో పొందుపరిచి వెంటనే అమలు చేయాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరిచి ఓ బీసీలకు న్యాయం జరిగేలా సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాల న్నారు. కాగా జూన్ రెండో వారంలో పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో, పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గం గల పెంపుదల చేస్తూ నిర్ణయం తీసుకుంటున్న నేపథ్యంలో, అదే విధంగా మహిళా బిల్లు కూడా ఆమోదిం చాలని, మహిళా బిల్లులో బీసీలకు సబ్కోట అమలు చేస్తూ తీర్మానం చేయాలని ఆయన కోరారు. ఓ బి సి మహిళలకు రిజర్వేషన్ కోట అమలు చేయకుంటే దేశవ్యాప్తంగా బీసీ మహిళల ఉద్యమాలు తెరలేస్తాయని ఆయన హెచ్చరించారు. సుప్రీంకోర్టు ఏ విధంగా తీర్పునిచ్చిందో, అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం వచ్చే పార్లమెంటు సమావేశాల్లో మహిళా రిజర్వేషన్ బిల్లుతోపాటు, ఓబీసీల మహిళా రిజర్వేషన్ సబ్ కోటా వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు గుర్రం మహేశ్వర్, బీసీ నాయకులు వడ్ల నారాయణ, మంగలి రాజు, బెస్త రాజేందర్, తదితరులు, పాల్గొన్నారు.

టిఆర్ఎస్ జండా పండుగలు విజయవంతం చేద్దాం

నారాయణపేట ప్రతినిధి, మే 21, (నినాదం):

జిల్లా కేంద్రంలో ఈ నెల 26వ తేదీన ఉదయం 10 గంటలకు నిర్వహించనున్న టి ఆర్ ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ జిల్లా అధ్యక్షులు గావినోళ్ల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు మయూరి చంద్రు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో ఏర్పాటైన తెలంగాణ రక్షణ సేన పార్టీకి జిల్లాలో అన్ని వర్గాల ప్రజల నుండి విశేష ఆదరణ లభిస్తోందన్నారు. మహిళలు, యువత, రైతులు, నిరుద్యోగులు, ఉద్యమకారులు పెద్ద ఎత్తున పార్టీ లో చేరుతున్నారని తెలిపారు. ఇప్పటికే జిల్లాలోని 28 గ్రామాల్లో పార్టీ కమిటీలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ నెల 20వ తేదీ నుండి వచ్చే నెల 20వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా గ్రామాలు, మండల కేంద్రాలు నాలుగు మున్సిపాలిటీల్లో జెండా ఆవిష్కరణ పండుగ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. పార్టీ అధికారం లోకి వస్తే ప్రతి విద్యార్థికి ఉచిత విద్య, ప్రతి పేద కుటుంబానికి ఉచిత వైద్యం అందిస్తామని తెలిపారు. సామాజిక న్యాయం, రైతు సంక్షేమం కోసం ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తామని, యువతకు నాలుగు లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. స్వయం ఉపాధి కోసం బ్యాంకులతో సంబంధం లేకుండా ప్రభుత్వమే రూ.20 కోట్ల వరకు రుణ సహాయం అందించే విధానాన్ని తీసుకువస్తామని పేర్కొన్నారు. అలాగే నారాయణ పేట పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రి లేనందునా ప్రజలు చాలా యిబ్బంది పడుతున్నారనీ, కాబట్టి వెంటనే ఆసుపత్రి నిర్మాణం చెయ్యాలని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసాను కేవలం రెండు ఎకరాలకు మాత్రమే పరిమితం చేయడం రైతులకు అన్యాయం అని విమర్శించారు. మిగిలిన ఎకరాలకు కూడా రైతు భరోసా నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా చౌక్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించి, అనంతరం కలెక్టర్ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి వినతిపత్రం అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో కొడంగల్ నియోజకవర్గం టి ఆర్ ఎస్ ఇంచార్జి నీలి జనార్దన్, కొత్త పల్లి మండలం అధ్యక్షులు శివ శంకర్, ఖాజీపూర్ వెంకటప్ప ఆశన్ పల్లి నారాయణ రెడ్డి విట్ల పూర్ భీంశప్ప లతో పాటు జిల్లా నాయకులు , తదితరులు పాల్గొన్నారు.

దేశానికి సమాచార సాంకేతిక

విప్లవాన్ని తెచ్చిన ఘనత రాజీవ్ గాంధీదే

నిజామాబాద్ కార్పొరేషన్ డీసీసీ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ

నిజామాబాద్ ప్రతినిధి, మే 21 (నినాదం):

భారతదేశంలో “సమాచార సాంకేతిక విప్లవాన్ని” తీసుకొచ్చిన ఘనత దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీదేనని, నాటి ఆయన దూరదృష్టి వల్లే ఈ రోజు భారతీయ యువత ప్రపంచవ్యాప్తంగా సాఫ్ట్ వేర్ రంగంలో అగ్రగామిగా నిలిచిందని నిజామాబాద్ కార్పొరేషన్ డీసీసీ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ పేర్కొన్నారు. గురువారం భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, వినాయక నగర్ లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి రామకృష్ణ, నగేష్ రెడ్డి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పిసిసి ఆదేశాల మేరకు నిజామాబాద్ లోని ప్రభుత్వ ఆసుపత్రిలో నగేష్ రెడ్డి,బొబ్బిలి రామకృష్ణ చేతుల మీదుగా పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బొబ్బిలి రామకృష్ణ మాట్లాడుతూ మే 21 మన దేశ చరిత్రలో ఒక అత్యంత విషాదకరమైన రోజని, భారతదేశాన్ని ఆధునిక యుగంలోకి నడిపించిన మహానాయకుడు, భారతరత్న, మన మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి అని, దేశం కోసం తన ప్రాణాలనే అర్పించిన ఆ అమరవీరుడికి ఈ సందర్భంగా మనం ఘన నివాళులు అర్పిస్తున్నామన్నారు. రాజీవ్ గాంధీ కేవలం 40 ఏళ్ల వయసులోనే దేశ ప్రధాని బాధ్యతలు చేపట్టి, భారతదేశ చరిత్రలోనే అత్యంత పిన్న వయస్కుడైన ప్రధానమంత్రిగా రికార్డు సృష్టించారన్నారు. ఆయనది యువ రక్తం, ఆధునిక ఆలోచనలు అని పేర్కొన్నారు. ఈ రోజు మనం వాడుతున్న స్మార్ట్ ఫోన్లు, కంప్యూటర్లు, ఇంటర్నెట్ వీటన్నింటికీ పునాది వేసింది రాజీవ్ గాంధే అని, ఆయనే యువతకు రాజకీయాల్లో భాగస్వామ్యం ఉండాలని, ఓటు హక్కు వయస్సును 21 ఏళ్ల నుండి 18 ఏళ్లకు తగ్గించిన ఘనత కూడా ఆయనదేనని, పంచాయతీ రాజ్ వ్యవస్థ ద్వారా గ్రామాలకు స్వయంప్రతిపత్తిని, అధికారాలను కట్టబెట్టారన్నారు. దేశాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న తరుణంలో, ఉగ్రవాదం రూపంలో ఆయనను మనం కోల్పోయామని,ఆయన మరణం దేశానికి తీరని లోటని, అందుకే రాజీవ్ గాంధీ బలిదానానికి గుర్తుగా ప్రతి ఏటా మే 21ని మనం “జాతీయ ఉగ్రవాద వ్యతిరేక దినోత్సవం” గా జరుపుకుంటున్నామని గుర్తు చేశారు. హింస, ఉగ్రవాదం వల్ల సమాజానికి నష్టమే తప్ప లాభం లేదని చాటిచెప్పడమే ఈ రోజు యొక్క ముఖ్య ఉద్దేశమని, అలాగే రాజీవ్ గాంధీ జ్ఞాపకార్థం ప్రతీ సంవత్సరం జిల్లా మీదుగా రాజీవ్ సద్భావన యాత్ర, రాజీవ్ సంస్మరణ జ్యోతీ యాత్రా తమిళనాడు నుండి ఢిల్లీ వెళ్లే క్రమంలో జిల్లాలో కూడా అట్టహాసంగా యాత్రలో పాల్గొని విజయవంతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్,మేయర్ ఉమారాణి , పిసిసి ప్రధాన కార్యదర్శి రామ్ భూపాల్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతరెడ్డి రాజారెడ్డి,జిల్లా కాంగ్రెస్ కోశాధికారి భక్తవత్సలం, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తారా చాంద్,కౌడపు శరత్,వేంపల్లి రత్నాకర్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ గౌడ్, కంజర్ రవి,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు విపుల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ స్థాయి విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం

వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్

వైరా మే 20 (నినాదం):
ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే నిరుపేద కుటుంబాలకు చెందినవిద్యార్థినీ విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించటమే ప్రభుత్వ లక్ష్యమని వైరా ఎమ్మెల్యే మాలోత్ రామదాసు నాయక్ పేర్కొన్నారు. వైరా నియోజకవర్గ కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల లో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు.తమ ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో 200 కోట్ల రూపాయలను కేటాయించి ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం చేపడుతున్నదని, తద్వారా నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యాపరమైన సౌకర్యాలను కల్పిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో ప్రజా పాలన ద్వారా అనేక సంక్షేమ పథకా లను క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, కాంగ్రెస్ పార్టీ డాక్టర్ సెల్ జిల్లా అధ్యక్షు లు డాక్టర్ కాపా మురళీకృష్ణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పమ్మి అశోక్, మచ్చా బుజ్జి, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కేంద్రం ఓబీసీ కుటుంబాలను లెక్కించాలి

తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్

నిజామాబాద్ ప్రతినిధి, మే 21 (నినాదం) :
జాతీయ జనగణనలో బీసీ కులగణన చేపట్టవచ్చని సుప్రీంకోర్టు నిన్న ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నాం, సుప్రీంకోర్టు తీర్పు కులగణన వ్యతిరేకులకు చెంపపెట్టు లాంటిదని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో నరాల సుధాకర్ విలేఖరులతో మాట్లాడుతూ....ఈరోజు సుప్రీంకోర్టు బీసీ కులం చేయాలని ఇచ్చిన తీర్పుకు ముఖ్య కారణం తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ పోరాట ఫలితమేనని అన్నారు.దేశవ్యాప్తంగా బీసీ జనాభా ను లెక్కించాలని, జనాభాలో సగభాగానికి పైగా ఉన్న బీసీలకు రాజ్యాంగ బద్ధమైన హక్కులు దక్కాలని తాము దశబ్దాలుగా, చేసిన పోరాట ఫలితమే ఈరోజు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అని ఆయన తెలిపారు కులగనన చేస్తామని హామీ ఇచ్చి కేంద్ర ప్రభుత్వం బీసీలను మోసం చేయాలని చూసిందని, సుప్రీంకోర్టు తీర్పుతో నైనా కేంద్ర ప్రభుత్వం తమ మనసు మార్చుకుని ప్రస్తుతం మొదటి దఫా జరుగుతున్న కుటుంబాల లెక్కింపులో బీసీ కుటుంబాల లెక్కింపు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు బీసీ జనాభా లెక్కలను సుప్రీంకోర్టు సమర్థించినందుకు సుప్రీంకోర్టు ప్రత్యేక ధన్యవాదాలు అని నగర అధ్యక్షులు దర్శనం దేవేందర్ అన్నారు.ఈ విలేకరుల సమావేశంలో కరిపె రవీందర్, మాడ వేడి వినోద్ కుమార్, కొయ్యాడ శంకర్, సాయి బసవ, కొట్టూరు చంద్రకాంత్, శ్రీలత, బగ్గలి అజయ్, సుర్వార్ విజయ్, చెరుకు లక్ష్మణ్ గౌడ్, సురేందర్, దేశాయి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

భారత ఆధునిక శిల్పి, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ

శాసనసభ్యులు కాలే యాదయ్య..

చేవెళ్ళ మే 21(నినాదం):
భారతదేశంలో సాంకేతిక, కంప్యూటర్లు, టెలికమ్యూనికేషన్లను ప్రవేశపెట్టి ఐటీ విప్లవానికి పునాది వేసిన మహోన్నత వ్యక్తి మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని, శాసనసభ్యులు కాలే యాదయ్య అన్నారు.. గురువారం మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి పురస్కరించుకొని చేవెళ్ల మున్సిపల్ పట్టణ కేంద్రంలోని,ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి స్థానిక చేవెళ్ల శాసనసభ్యులు శ్రీ కాలే యాదయ్య ఘనంగా నివాళులర్పించారు...ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో యువత భాగస్వామ్యాన్ని పెంచడానికి 1988లో ఓటు వేసే వయస్సును 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించారు.పంచాయతీ రాజ్ స్థానిక స్వపరిపాలనను బలోపేతం చేయడానికి, అధికార వికేంద్రీకరణ కోసం పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేశారు. విద్యా సంస్కరణలు: గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడా నికి దేశవ్యాప్తంగా నవోదయ విద్యాలయాలను ఏర్పాటు చేశారు.రాజీవ్ గాంధీ దేశ అభివృద్ధికి, యువత సాధికారతకు చేసిన సేవలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి కృషితో... రోడ్డు సమస్యకు పరిష్కారం

కాంగ్రెస్ మౌలాలి డివిజన్ అధ్యక్షులు పోతుల వినోద్ యాదవ్

మల్కాజిగిరి, మే 21(నినాదం)
కొన్ని సంవత్సరాలుగా స్థానిక ప్రజలు రోడ్ల సమస్య తో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు. ఈ సమస్యను స్థానిక కాలనీ వాసులు కాంగ్రెస్ మౌలాలి డివిజన్ అధ్యక్షులు పోతుల వినోద్ యాదవ్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు దృష్టికి తీసుకు వెళ్ళగా, వెంటనే స్పందించి, సంబందిత అధికారులతో మాట్లాడి సీసీ రోడ్డు ల నిర్మాణానికి 16 లక్షలను శాంక్షన్ చేయించారు. గురువారం మౌలాలి సర్కిల్ జవహర్ నగర్‌లోని ఫస్ట్ లైన్, సెకండ్ లైన్ లల్లో రోడ్ల నిర్మాణ పనులకు రూ.16 లక్షల వ్యయం తో జరగ బోతున్న పనులను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వినోద్ యాదవ్ మాట్లాడుతూగత కొన్ని సంవత్సరాలుగా ఈ ప్రాంత ప్రజలు రోడ్ల సమస్య కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి చొరవ తో సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే నిధులు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుని, రూ.16 లక్షలను రోడ్డు పనులు ప్రారంభించేందుకు కృషి చేయడం జరిగిందన్నారు. అనంతరం స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ, ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న సమస్యకు పరిష్కారం లభించడం పట్ల స్థానికులు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ మౌలాలి డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్, సీనియర్ నాయకులు సత్య మూర్తి, అరుణ్ గౌడ్, అలిజన్, చుంకు శ్రీనివాస్, ఫారుక్, భాస్కర్, యూసుఫ్, చందు, రైముద్దీన్, శశాంక్ గౌడ్, ముక్తార్, షకీల్, మల్లేష్, మాజీ మహిళా నాయకురాలు మైముదా, రోజమ్మ, యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజయ్, మధు, లక్ష్మణ్, నాని, స్థానిక కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

శుక్రవారం । తెలంగాణ
22 మే 2026
నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

డి.సి.ఓ, హత్నూర ఎంపీడీవో, ఏపీఎంలకు షోకాజ్ నోటీసులు జారీ

సంగారెడ్డి బ్యూరో, మే 21 (నినాదం):
హత్నూర మండలంలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో చోటుచేసుకున్న నిర్లక్ష్యం, సమన్వయ లోపాలు, పర్యవేక్షణలో వైఫల్యాలపై జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో జిల్లా సహకార అధికారి కిరణ్ కుమార్, హత్నూర ఎంపీడీవో బి.శంకర్, అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ రాజశేఖర్‌లకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. హత్నూర మండలంలో ధాన్యం కొనుగోలు కార్యకలాపాలు సంతృప్తికరంగా నిర్వహించబడటం లేదని గుర్తించామని, కొనుగోలు కేంద్రాల వద్ద పర్యవేక్షణ, మానిటరింగ్, సమన్వయంలో తీవ్ర లోపాలు ఉన్నట్లు వెల్లడైందన్నారు. ఈ విషయమై పలు మార్లు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ పరిస్థితిలో మార్పురాకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఫీల్డ్ స్థాయిలో సమర్థవంతమైన పర్యవేక్షణ లేకపోవడం, ధాన్యం కొనుగోలు ప్రక్రియలో జాప్యాలు చోటుచేసుకోవడం, సంబం ధిత శాఖలు, ఏజెన్సీల మధ్య సమన్వయం లోపించడం వల్ల కొనుగోలు ప్రక్రియలో జాప్యం జరుగుతున్నట్లు గుర్తించామన్నారు ,రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొను గోళ్లు సకాలంలో పూర్తి చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో నిర్లక్ష్యానికి తావులేదని స్పష్టం చేశారు.ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేసి, మూడు రోజుల లోగా తమ వివరణ సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.



వెంకటేశ్వ స్వామి దేవాలయం హుండీ లెక్కింపు....

మల్కాజిగిరి, మే 21 (నినాదం)
మల్కాజిగిరి సర్కిల్ ఆనంద్ బాగ్ లోని శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి దేవస్థానం లో స్వామి వారికి భక్తులు హుండీలో సమర్పించిన కానుకలను గురువారం ఎండోమెంట్ పర్యవేక్షణ అధికారి మోహన్ రెడ్డి సమక్షం లో లెక్కించగా, 59 రోజుల ఆదాయం 3,66,693 (మూడు లక్షల అరవై ఆరు వేల ఆరువందల తొంబై మూడు రూపాయలు) వచ్చినట్టు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎబి రవీంద్ర రెడ్డి తెలిపారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమం లో ఆలయ అర్చకులు ముడుంబై వెంకట రమణా చార్యులు, డా తులసి వెంకట రమణా చార్యులు, ఆలయ జూనియర్ అసిస్టెంట్ సంద్ర సుధాకర్, అభివృద్ధి కమిటీ మాజీ సభ్యులు సానాధి శంకర్ , గణేష్ (కన్నా), హేమంత్ కుమార్, శ్రీకాంత్, అనిత, పద్మావతి, భక్తులు రత్నమాల, గాంధీ, కెవిఎస్ ప్రసాద్, శ్రీదేవి, మాధవి, వి సరిత, ప్రతిభ, లక్ష్మీ, వరలక్ష్మి, దివ్య, హర్షిత, సీతాలక్ష్మి, రామలక్ష్మి, నారాయణమ్మ, ఎల్లమ్మ, నాగమల్లేశ్వరి, శ్రీలక్ష్మి, గంగా, సాయి, తదితరులు, పాల్గొన్నారు.

ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

సంగారెడ్డి బ్యూరో , మే 21 (నినాదం):
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 22న నిర్వహించనున్న జిల్లా స్థాయి కార్యక్రమ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ గురువారం సంబంధిత అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్యక్రమాన్ని ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో ఇప్పటికే ప్రజా పాలన కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించామని, అదే స్ఫూర్తితో జిల్లా స్థాయి కార్యక్రమాన్ని కూడా విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలు, వివిధ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిన వారి వివరాలు, ప్రభుత్వం కేటాయించిన నిధుల సమాచారం,జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరు, సాధించిన పురోగతిని ప్రజలకు వివరించేలా ఆయా శాఖల అధికారులు తదితర అంశాలతో సమగ్ర నివేదికలు సిద్ధం చేసి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ రూపంలో సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. శాఖల వారీగా అధికారులు సమన్వయంతో బాధ్యతలు నిర్వర్తించాలని తెలిపారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో అడిషనల్ కలెక్టర్లు, జడ్పీ సీఈవో, వివిధ సంక్షేమ శాఖల అధికారులు, రెవెన్యూ అధికారులు తదితర జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సమ్మె విరమణ.

జవహర్ నగర్ మే, 21 (నినాదం)
సమ్మె విరమించామని భవన నిర్మాణ పనులు యధావిధిగా కొనసాగుతాయని కార్మికులు స్పష్టం చేశారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ లోని భవన నిర్మాణ కార్మికులు చేస్తున్న సమ్మెను గురువారం విరమించామని తెలిపారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ పెంచిన ధరల ప్రకారం యజమానులు కొత్త ధరలను పాటించాలని కార్మికుల సంక్షేమం కోసం కమిటీ కట్టుబడి ఉంటుందని అన్నారు. పెరిగిన నిత్యావసర ధరలతో కార్మికులు ఆర్థిక అవస్థలు పడుతున్నారని కాంట్రాక్టర్లు కూలీలు ఏకతాటిపైకి వచ్చి హక్కులను సాధించుకునేందుకు గత ఆరు రోజులుగా సమ్మె నిర్వహించామని కార్మిక సంఘాల సమక్షంలో ధరలు పెంచుతూ నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. అనంతరం కార్మికులు బైక్ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, రమేష్ చారి, కార్మిక సంఘం అధ్యక్షుడు యాదగిరి, ప్రధాన కార్యదర్శి బూడిద వెంకటేష్, బాబు, మల్లేష్, యాకయ్య, రమణారెడ్డి, చిన్నారెడ్డి, ఐలయ్య, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

గత పాలకుల వైఫల్యానికి ఫలితమే... జవహర్ నగర్ డంపింగ్ కొండ

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్.

జవహర్ నగర్, మే 21 (నినాదం):
గత ప్రభుత్వ పాలకుల వైఫల్య కారణంగానే జవహర్ నగర్ ప్రాంత ప్రజలు డంపింగ్ యార్డ్ సమస్యకు గురై కొట్టుమిట్టాడుతున్నారని, జవహర్ నగర్ ప్రాంత ప్రజల ప్రాణాలకు సంకటంగా మారిన డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుముఖంగా ఉన్నారని డిసిసి అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారానికి ఏర్పాటుచేసిన అఖిలపక్ష పార్టీల నాయకులతో ఏర్పాటుచేసిన సమావేశంలో వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ ఈనెల 4వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ సమస్యపై స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని దానికి కావలసిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారని దానికి సాక్షులుగా ఎంపీ ఈటల రాజేందర్ ఎమ్మెల్యే మల్లారెడ్డి లేనని అన్నారు. జవహర్ నగర్ డంపింగ్ చెత్త పేరుకు పోవడానికి ప్రధాన కారణం గత పాలకుల వైఫల్యా లేనని దుయ్యబట్టారు. డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుగాను ముఖ్యమంత్రి సముఖంగా ఉన్నారని ఈ సమస్యకు పరిష్కారం చూపేలా అధికారులు ప్రాజెక్టు రూపొందించాలని ఆదేశించారని అది మా ముఖ్యమంత్రి చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు.

ఆధునిక సాంకేతిక స్వప్నికుడు రాజీవ్ గాంధీ

చేవెళ్ళ అసెంబ్లీ ఇంచార్జీ భీమ్ భరత్..

చేవెళ్ల మే 21 (నినాదం):
భారతదేశ మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ,ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతం ద్వారా దేశాన్ని 21వ శతాబ్దంలోకి నడిపించి మన దేశ దిశను సమూలంగా మార్చిన 'ఆధునిక భారత శిల్పి, దేశ రాజకీయాల్లో అనేక సంస్కరణలు తీసుకువచ్చిన మహోన్నతమైన వ్యక్తి అని చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ ప్రామైన భీమ్ భరత్ పేర్కొన్నారు.. భారతదేశ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని చేవెళ్ల నియోజకవర్గం, మొయినాబాద్ మండల హిమాయత్ నగర్ చౌరస్తా లో రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి దిక్సూచి, ఐటీ రంగ అభివృద్ధి ప్రధాత, దేశాభివృద్ధికి అహర్నిశలు కృషి చేసి ఉగ్రమూక దాడికి బలైన రాజీవ్ జీ.నీ ఆశయం, స్ఫూర్తి మాకు, భవిష్యత్ తరాలకు ఎప్పుడూ స్ఫూర్తి దాయకమే అని అన్నారు..కంప్యూటర్, టెలికాం విప్లవం:

1980వ దశకంలో భారతదేశంలో టెలికాం, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగాలు అభివృద్ధి చెందేలా చేసి, దేశంలో కంప్యూటర్ యుగానికి నాంది పలికారు.ఓటు హక్కు వయస్సు తగ్గింపు: యువతను దేశ రాజకీయాల్లో భాగస్వామ్యం చేయాలనే ఉద్దేశంతో, 1989లో చేసిన 61వ రాజ్యాంగ సవరణ ద్వారా ఓటు వేసే అర్హత వయస్సును 21 ఏళ్ల నుండి 18 ఏళ్లకు తగ్గించారు.పంచాయతీ రాజ్ వ్యవస్థ: గ్రామాల్లో పాలన వికేంద్రీకరణ జరగాలని, స్థానిక సంస్థలు బలోపేతం కావాలని భావించి, పంచాయతీ రాజ్ వ్యవస్థకు రాజ్యాంగ హోదా కల్పించడానికి బలమైన పునాదులు వేశారు.జవహర్ నవోదయ విద్యాలయాలు: గ్రామీణ ప్రాంతాల్లోని పేద, ప్రతిభావంతులైన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే లక్ష్యంతో 1986లో నవోదయ విద్యాలయాలను ప్రారంభించారు.పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం: రాజకీయాల్లో అస్థిరతకు కారణమవుతున్న పార్టీ ఫిరాయింపులను అరికట్టడానికి 1985లో చరిత్రాత్మకమైన పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని తీసుకువచ్చిన మహా మేధావి అన్నారు.. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్ మొయినాబాద్ మండలం అధ్యక్షులు మాణయ్య సర్పంచ్ రాములు, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కృష్ణ రెడ్డి , బద్రప్ప కంజర్ల భాస్కర్ గణేష్ గౌడ్ మినజుద్దీన్ సుధాకర్ గౌడ్ మల్లేష్ , దయానంద గౌడ్ చిలుకూరు ఆంద్రూ , హిమాయత్ నగర్ రవి సురేష్ అమ్డాపూర్ , మల్లేష్ ఎన్కేపల్లి , బిక్షపతి విక్రమ్ రెడ్డి , గన్నెపగ నర్సింగ్ రావు చంద్ర శేఖర్ శంకర్ గౌడ్ రాజేందర్ యాదవ్ , శ్రీనివాస్ రామ్ రెడ్డిచిలుకూరు రాజు , మైసయ్య , నవాబ్ పెట్ శేఖర్ జయరాం రెడ్డి , చిలుకూరు కుమార్ ధనరాజ్ , చించల్ పెట్ పాండు రంగా రెడ్డి, మద్దూరు సర్పంచ్ రాజు నాయక్ కొమరబండ సుభాష్ చంద్రబోస్,నాగిరెడ్డి గూడ సర్పంచ్ సంజీవ రెడ్డి అంతప్పగూడ పెంటయ్యఅన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మహిళా ప్రెసిడెంట్స్, ఎస్టీ, ఎస్సీ, బీసీ, మైనారిటీ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్ళు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు...

అమ్మా నేను దొరికిపోయా..!!.

పోలీసుల వేగంతో నాలుగేళ్ల చిన్నారి సురక్షితం..!!

హైదరాబాద్ (ప్రతినిధి, మే 21(నినాదం)
ఒక్క క్షణం కనిపించకుండా పోయిన నాలుగేళ్ల చిన్నారి..ఆమె కోసం కన్నీళ్ల పెట్టుకున్న తల్లి..ఆందోళనలో కరిగిపోయిన కుటుంబం.. అలాంటి సమయంలో దేవుడిలా నిలిచారు. రాజేంద్రనగర్ జోన్ బండ్లగూడ పోలీసులు.హైదరాబాద్ పాతబస్తీ చాంద్రాయణగుట్ట గౌస్‌నగర్ ప్రాంతంలో గురువారం మధ్యాహ్నం జరిగిన ఈ ఘటన స్థానికులను భావోద్వేగానికి గురిచేసింది. ఇంటి వద్ద ఆడుకుంటున్నా నాలుగేళ్ల బాలిక ఒక్కసారిగా కనిపించకపోవడంతో ఆమె తల్లిఆర్తనాదాలతో స్థానిక బండ్లగూడ ఠాణాకు పరుగెత్తింది.తల్లి కళ్లలో భయం..గుండెల్లో ఆందోళన చూసిన వెంటనే బండ్లగూడ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఆర్.దేవేందర్, స్పందించారు. పిల్లలను తప్పకుండా కనిపెడతాం అంటూ కుటుంబానికి ధైర్యం చెప్పి ప్రత్యేక బృందాన్ని రంగంలోకి దించారు. సెక్టార్ ఎసఐ నాగరాజ్‌రెడ్డి, కానిస్టేబుల్ రవి, ముఖేష్‌లు ఘటన స్థలానికి చేరుకుని గాలింపు చేపట్టారు. ప్రతి విధినా వెతికారు.ప్రతిమలను పరిశీలించి ఆదారిలోని సీసీటీవీ నిఘా కెమెరాలను చెక్‌చేస్తు చిన్నారి కోసం నిరంతరం శ్రమించారు. చివరకు మధ్యాహ్నం 3.20గంటలకు సమీప కాలనీలో చిన్నారిని క్షేమంగా గుర్తించారు.వేంటనే బాలికను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు.బాలికను చూసిన క్షణంలో తల్లిదండ్రులు కళ్లలో ఆనందభాష్పాలు వెల్లువెత్తాయి. మా బిడ్డను తిరిగి ఇచ్చారు. అంటూ పోలీసుల ముందు చేతులు జోడించి కృతజ్ఞతలు తెలిపారు. కేవలం రెండు గంటల వ్యవధిల్లోనే చిన్నారిని గుర్తించి కుటుంబానికి అప్పగించిన బండ్లగూడ పోలీసుల పనితీరుపై స్థానికులు ప్రశంసలు కురిపించారు.పోలీసులు ఉంటే ప్రజలకు భరోసా ఉంటుంది అనే మాటను ఈ ఘటన మరోసారి నిజం చేసింది...

సమస్యల పరిష్కారమే లక్ష్యం..తల్లోజు గీతా ఆచారి

అమనగల్లు మే 21(నినాదం) :
ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని మూడో వార్డులోని సాకిబండ, వేములకుంట తండాలలో వైస్ చైర్‌పర్సన్ గీత ఆచారి, కమిషనర్ రాఘవేందర్ రెడ్డి విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా మిషన్ భగీరథ నీరు, సీసీ రోడ్లు, డ్రైనేజీ సమస్యలను స్థానికులు వారి దృష్టికి తెచ్చారు. నిరుపయోగంగా ఉన్న వాటర్ ట్యాంకును వెంటనే వాడుకలోకి తెచ్చి, గ్రామాలలో ఉన్న అన్ని సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, నేతలు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

అమనగల్లు, మే 21(నినాదం) :
మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వేడుకలను గురువారం ఆమనగల్లు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తెల్గమల్ల జగన్, పట్టణ అధ్యక్షుడు మానయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్, సర్పంచ్ మండ్లి రాములు, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు ముఖ్య అతిథిలుగా హాజరై రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. రాజీవ్ గాంధీ అడుగుజాడల్లో నేటి యువత ప్రయాణించాలన్నారు. కార్యక్రమంలో కో ఆప్షన్ మెంబర్ ఖాదర్, నాయకులు కాలే మల్లయ్య, అవ్వారి శివలింగం, కసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఖాదర్ ఖాద్రి, కండె సాయి, అబ్దుల్ అలీమ్, యూత్ ప్రెసిడెంట్ శ్రీకాంత్, అబ్దుల్ కరీం, రాష్ట్ర కార్యదర్శి ఫరీద్, కొండల్ రెడ్డి, ఎంగలి ప్రసాద్, నాజర్, దేవరశెట్టి మహేష్, సురేష్, రఫీ, మల్లేష్, రాగ్య తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్ తరాలకు శాపంగా

మారుతున్న పర్యావరణం

- కళారూపాల ద్వారా ప్రజలను మేలుకొలుపి ప్రకృతిని కాపాడుకుందాం
- ప్రముఖ సంగీత దర్శకులు బల్లెపల్లి మోహన్, సీజీఆర్ ప్రెసిడెంట్ లీలా లక్ష్మారెడ్డి

అమనగల్లు, మే 21(నినాదం):
నానాటికి పెరుగుతున్న పర్యావరణ కాలుష్యం కారణంగా సంభవిస్తున్న వాతావరణ మార్పుల ప్రభావాల రీత్యా మానవ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతున్న సమయంలో ప్రజలను చైతన్య పరిచి ప్రభుత్వాలను మేల్కొలిపే ప్రయత్నంలో భాగంగా పొంచి ఉన్న ప్రమాదాన్ని విస్తృతంగా జనాల్లోకి తీసుకెళ్లే ప్రయత్నంలో భాగంగా ది ఎర్త్ సెంటర్ లో కవులు, రచయితలు, కళాకారులతో ఏర్పాటు చేయబడిన రెండు రోజుల సమావేశం గురువారం ముగిసింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథి గా ప్రముఖ సంగీత దర్శకులు బల్లేపల్లి మోహన్ పాల్గొని మాట్లాడుతూ గడిచిన గత కాలంలో ప్రకృతి సంపద విచ్చలవిడిగా అవసరానికి మించి వినియోగించడం కారణంగా నేడు భవిష్యత్ తరాలకు ఇది శాపంగా మారుతుందని అన్నారు. మన పాపం రాబోయే తరాల పాలిట శాపంగా మారకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ కోసం పాటు పడాలని పిలుపునిచ్చారు. భారత స్వాతంత్ర ఉద్యమం నుండి స్వరాష్ట్ర తెలంగాణ సాధన వరకు కవులు రచయితలు కళాకారుల పాత్ర వర్ణించలేనిదని నేడు హరిత ఉద్యమంలో అదే తీరులో కలం, గళం కదలాలని అన్నారు.అనంతరం కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ పర్యావరణ సంస్థ అధ్యక్షురాలు శ్రీమతి లీలా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రకృతి మాత ఋణం తీర్చుకునే ప్రయత్నంలో మాతో కలిసి నడిచేందుకు విచ్చేసి ఈ రెండు రోజుల సమావేశాన్ని విజయవంతం చేసిన కవులు, రచయితలు, కళాకారులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం వారని ఘనంగా సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సి జి ఆర్ సంస్థ ఫౌండర్ లక్ష్మారెడ్డి ,వందేమాతరం ఫౌండేషన్ ఫౌండర్ రవీందర్ రావు ,డా. జగన్,ఎస్కె చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ ఎస్కె లెనిన్ బాబు, ప్రముఖ పర్యావరణ శాస్త్రవేత్త డాక్టర్ నక్క సాయి భాస్కర్ రెడ్డి , యానాల వెంకట రెడ్డి , ఉమా మహేశ్వర్ రెడ్డి , సుస్థిర పుడమి పత్రిక సంపాదకులు రమేష్ రావు, కవులు రచయితలు కళాకారులు, సిజిఆర్ సంస్థ సిబ్బంది మామిడి శంకరయ్య, నాగేష్, రజనీకాంత్, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులు మార్కింగ్ చేసుకునేలా పని చేయాలి

జిల్లా కలెక్టర్ హైమావతి

సిద్ధిపేట /బ్యూరో, మే 21(నినాదం)
సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో గురువారం రోజున ఇందిరమ్మ ఇళ్లు, ఏంజీఎన్ఆర్ఈజీఎస్, 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగం నూతన ఘన వ్యర్థాల నిర్వహణ-2026 గూర్చి, ఎంపిడిఓ, ఎంపీఓ, గృహనిర్మాణ, ఏపిఎం, పంచాయతీ రాజ్, ఇతర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ హైమావతి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జూన్ 2 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా సామూహిక ఇందిరమ్మ గృహ ప్రవేశాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో నిర్మాణంలో స్లాబ్ లెవెల్ లో ఉన్న అన్ని గృహాలు పూర్తి స్థాయిలో నిర్మించి సామూహిక గృహ ప్రవేశాలు కార్యక్రమంలో ప్రారంభించేందుకు అధికారులు సిద్ధం చెయ్యాలని ఆదేశించారు. మండలాల గ్రామాల వారిగా ఎన్ని శాంక్షన్, ఎన్ని మార్కింగ్, నిర్మాణంలో ఎన్ని బేస్ మెంట్, స్లాబ్, గోడల స్థాయిలో, పే మెంట్ వివరాలు, మార్కింగ్ చేసుకుని నిర్మాణం ఆపేసిన గృహాలు వంటి వివరాలను అధికారులతో ఆరా తీశారు. మండల పరిషత్ అధికారులు గృహ నిర్మాణ

ఇంజనీరింగ్ అధికారులే గ్రామాల వారిగా లబ్ధిదారులను కలిసి నిర్మాణం లోని గృహాలను వేగంగా పూర్తి చేయించాలని మార్కింగ్ చేసుకుని ఇంటి నిర్మాణం ప్రారంభించని వారు పనులు మొదలు పెట్టాలని శాంక్షన్ అయిన కూడా ఇప్పటి వరకు మార్కింగ్ చేసుకుని లబ్ధిదారులు మార్కింగ్ చేసుకునేలా పని చెయ్యాలని ఆదేశించారు. ఈ నెల 30 వరకు మార్కింగ్ పెండింగ్ ఉన్నవి పనులు మొదలు పెట్టాలని లేనియెడల డిలీట్ చెయ్యాలని ఆదేశించారు.ఏంజీఎన్ఆర్ఈజీఎస్ గ్రామపంచాయతీ భవనాలు, అంగన్వాడీ భవనాలు, పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణం, సిసి రోడ్లు, డ్రైనేజీ, వీఠ భవనాలు, ఫుడ్ గ్రెన్ స్టోరేజ్ బిల్డింగ్స్, పెడరేషన్ బిల్డింగ్స్, కాంట్రాక్టర్ ముందుకు రాని యెడల కొత్తగా ఎన్నికైన సర్పంచ్ లతో సమావేశం పరిచి పనులు మొదలయ్యేలా పని చెయ్యాలని ఎంపిడిఓ, ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. రోజు వారిగా పని చేసిన మట్టుకు ఎఫ్టిఓ జెనరేట్ చెయ్యాలి. జూన్ 15 వరకు పనులు పూర్తి చెయ్యాలి. పి ఎచ్ సి, సబ్సెంటర్ ల మేజర్ మైనర్ రిపేర్లు సైతం పూర్తి చెయ్యాలని ఆదేశించారు.ఉపాధి హామీ పథకం ప్రస్తుతం రోజు 53వేలు లేబర్ సంఖ్య ఉందని ఈ లేబర్ సంఖ్య ఎక్కువ మొత్తంలో పెంచాలని ఆదేశించారు. లేబర్ సంఖ్య పెరిగితేనే మెటీరియల్ కాంపోనెంట్ కింద చేపట్టే పనులు పెంచుకోవచ్చని సూచించారు. ప్రతి గ్రామం వారిగా ఒక టార్గెట్ ప్రకారం పనులు చేపట్టాలని తెలిపారు. ప్రతి రోజు గ్రామాల్లోకి ఉదయం 7 గంటలకు ఉపాధి హామీ పథక పనులను అధికారులు తప్పనిసరిగా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఈ సంవత్సరం వనమహోత్సవం లో జిల్లా 15 లక్షల టార్గెట్ కేటాయించారని నర్సరీలు నిర్వహణ చెయ్యాలని, ఎస్ ఎచ్ జీ మహిళలతో ఒక సమావేశం నిర్వహించి ప్రణాళికను రూపొందించుకోవాలి. ముందుగా సైట్‌లు గుర్తించాలని ఎంపిడిఓలను ఆదేశించారు. రోడ్ వెంబడి కాకుండా ఎక్కువ సంవత్సరాలు ఉండేలా చెట్లను పెట్టాలని ఆదేశించారు. మండలాల్ వారిగా టార్గెట్ ఫిట్టింగ్ పనులు చేయూత పెన్షన్ ఫేస్ రికగ్నైస్ ప్రక్రియ వేగవంతం చెయ్యాలని డెత్ కేస్ లకు తప్పనిసరిగా మరణ ధృవీకరణ పత్రం తీసుకో వాలని ఆదేశించారు.15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగం నూతన ఘన వ్యర్థాల నిర్వహణ-2026, నిధులు ప్రాధాన్యత ప్రకారం సర్పంచ్ జనరల్ బాడీ నేతృత్వంలో తీర్మానం ప్రకారం వినియోగించుకోవాలని ఆదేశించారు. కమిషనర్ పంచాయతీ రాజ్ ఇచ్చిన నియమా వళి ప్రకారం గ్రామాల్లో కార్యక్రమాలు పగడ్బం దిగా నిర్వహించాలని ఎంపిడిఓ లను ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో జడ్పీ.సి ఈ ఓ రమేష్, డి ఆర్ డి ఓ జయదేవ్ ఆర్య,డి పి ఓ రవీందర్, పంచాయతీ రాజ్ ఈ ఈ శ్రీనివాస్ పాల్గొన్నారు.

శుక్రవారం । తెలంగాణ
22 మే 2026

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాలి
--గోలి శ్రీనివాస్ రెడ్డి

ఆమనగల్లు, మే 21(నినాదం):
నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సేవాలాంధిస్తానని ఎఫ్ఎస్సి చైర్మన్,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.గురువారం ఆమనగల్లు పట్టణ కేంద్రాల్లో గోలి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు.కడ్తాల్ ముఖ ద్వారం నుండి అభిమానులు,నాయకులు బాణాసంచా, డిజె పాటల నృత్యాలు, భారీ గజమాలతో స్వాగతం పలికి భారీ ర్యాలీ నిర్వహించారు.గోలి శ్రీనివాస్ రెడ్డి కి బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పుష్పగుచ్చాలు అందచేసి ఘనంగా సన్మానించారు.అనంతరం కేక్ కట్ చేసి పార్టీ నాయకులు,కార్యకర్తలకు తినిపించారు.

గద్వాల విజయలక్ష్మి సన్మానించిన ప్రభుత్వ విప్ డా.బల్మూర్ వెంకట్..

హైదరాబాద్ ప్రతినిధి, మే 21 (నినాదం)..
రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ గద్వాల విజయలక్ష్మిని, కమిషన్ సభ్యులు పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా, వారిని కలిసి అభినందనలు తెలిపిన ప్రభుత్వ విప్ డాక్టర్ బల్మూర్ వెంకట్, బీసీ కార్పొరేషన్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్, తదితరులు..

నేడు కుల ప్రజాసంఘాల జేఏసీ మండల కమిటీ ఎన్నికలు

కాటారం, మే 21(నినాదం):
సామాజిక తెలంగాణ ఉద్యమాల భాగంగా కుల ప్రజాసంఘాల జేఏసీ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కమిటీ ఎన్నికలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉదయం 11 గంటలకు కొయ్యూరులో మలహర్రావు మండల కమిటీ ఎన్నిక, మధ్యాహ్నం 3 గంటలకు మహా ముత్తారం మండల కమిటీ ఎన్నిక, సాయంత్రం 6 గంటలకు మహాదేవపూర్ మండల కమిటీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ సందర్భంగా అన్ని కుల సంఘాలు, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో హాజరై కుల ప్రజాసంఘాల జేఏసీని మరింత బలోపేతం చేయడానికి సహకరించాలని జిల్లా కమిటీ విజ్ఞప్తి చేసింది. సామాజిక ఉద్యమాల లక్ష్య సాధనలో ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చింది.

రైతులు ఆందోళనకు గురికావొద్దు
రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు

భూపాలపల్లి ప్రతినిధి, మే 21(నినాదం):
ధాన్యం కొనుగోలు విషయంలో రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కావొద్దని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. గురువారం ధాన్యం కొనుగోలు పై మంత్రి ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల నుంచి ప్రతి గింజను కొనుగోలు చేయడానికి కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. రైతులు ఎలాంటి అపోహలు, ఆందోళనలు పెట్టుకోవద్దని, ప్రభుత్వం పూర్తిస్థాయిలో వారి పక్షాన నిలుస్తుందని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా, సకాలంలో జరుగుతుందని మంత్రి తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు ప్రభుత్వం చేస్తున్నదని ఆయన వివరించారు. రైతుల సంక్షేమం రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశ మని, రైతుల ప్రయోజనాల పరిరక్షణకు ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.

పెన్షన్ లబ్ధిదారులకు అలర్ట్ - ఆధార్ ఫేస్ అథెంటికేషన్ తప్పనిసరి

పెబ్బేరు, మే 21 (నినాదం):
చేయూత పెన్షన్ లబ్ధిదారులకు పెబ్బేరు మున్సిపల్ కమిషనర్ ఖాజా ఆరిఫుద్దీన్ కీలక సూచనలు జారీ చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి ఆధార్ ఫేస్ అథెంటికేషన్ నిర్వహించడం తప్పనిసరి చేసినట్లు ఆయన తెలిపారు. పెన్షన్ లబ్ధిదారులందరూ వచ్చే నెల 15వ తేదీ లోపు ఆధార్ కార్డు వెంట తీసుకొని అంబేద్కర్ భవన్, రైతు భవన్, గ్రంథాలయం, తాపీ మేస్త్రి భవన్ కేంద్రాల్లో ఫేస్ అథెంటికేషన్ పూర్తి చేసుకోవాలని సూచించారు. నిర్దేశిత గడువులోపు అథెంటికేషన్ పూర్తి చేయని పక్షంలో పెన్షన్ సేవలకు అంతరాయం కలిగే అవకాశం ఉందని కమిషనర్ హెచ్చరించారు. లబ్ధిదారులు ఈ విషయాన్ని గమనించి సమయానికి ప్రక్రియ పూర్తి చేసుకోవాలని కోరారు.

మిల్లర్ల దోపిడి అధికారుల వత్తాసు

- రవాణా బంద్ హమాలీల కొరతతో ముప్పేట తిప్పలు
- సివిల్ సప్లై అధికారులు మిల్లర్లకు వత్తాసు
- సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి

మునుగోడు, మే 21 (నినాదం):
ఆరుగాలం చెమటోడ్చి, అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టి, పండించిన పంటను అమ్ముకునేందుకు అన్నదాతలు మండే ఎండలో అరిగోస పడుతున్నారు. మునుగోడు నియోజకవర్గం, యాదాద్రి భువనగిరి జిల్లా.చౌటుప్పల్ మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు తెరిచినా, అధికారుల నిర్లక్ష్యం, మిల్లర్ల మాయాజాలం వల్ల రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. మండలంలో మొత్తం 21 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇందులో పీఏసీఎస్ ఆధ్వర్యంలో 5, ఐకేపీ మహిళా సంఘాల (ఐకేపి) ఆధ్వర్యంలో 12, స్వచ్ఛంద సంస్థ (పీపిసి) ఆధ్వర్యంలో మరో 4 కేంద్రాలు నడుస్తున్నాయి. అయితే కేంద్రాలు కాగితాలకే పరిమితమయ్యాయే తప్ప, ధాన్యం కొనుగోళ్లు మాత్రం వేగవంతం కావడం లేదు. ఇప్పటివరకు కనీసం 25 శాతం ధాన్యం కూడా కొనుగోలు చేయకపోవడం అధికారుల ఉదాసీనతకు అద్దం పడుతోంది. ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను పక్కనబెట్టి, మ్యాశ్చూర్ (తేమ శాతం) కరెక్ట్‌గా ఉన్నప్పటికీ క్వింటాలుకు 5 కిలోల పైగా అదనంగా తూకం వేస్తూ రైతులను నిలువునా దోచుకుంటున్నారు. దీనికి తోడు ఎండ వేడిమికి లారీల్లోనే రోజుల తరబడి ధాన్యం నిల్వ ఉండటం వల్ల బరువు తగ్గుతోందని, ఆ భారాన్ని కూడా రైతులపైనే వేస్తూ 'తరుగు, తాలు' పేరుతో మరింత దోపిడీకి తెరలేపారు. సివిల్ సప్లై అధికారులు మాత్రం క్షేత్రస్థాయికి వచ్చి రైతుల బాధలను ఆలకించాల్సింది పోయి, మిల్లర్లకే వత్తాసు పలుకుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.
ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తూకం వేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించేందుకు తగినన్ని వాహనాలు లేవు. ఒకవేళ లారీలు మిల్లుల వద్దకు వెళ్లినా అక్కడ అన్‌లోడ్ చేయడానికి హమాలీలు రావడం లేదు. మిల్లర్లు ఇచ్చే హమాలీ కూలీ చాలడం లేదని వారు నిరసన తెలుపుతుండటంతో, దిక్కుతోచని స్థితిలో రైతులు తమ సొంత డబ్బులను అదనంగా చెల్లించి హమాలీలతో అన్‌లోడ్ చేయించుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. అంతేకాకుండా ధాన్యం మిల్లుల వద్ద వెంట వెంటనే అన్లోడ్ కాకపోవడం వల్ల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు లోడ్ చేసుకోవడానికి లారీలు రావడం లేదు. దీంతో కొనుగోలు కేంద్రాలలో ఉన్న హమాలీలు రెండు రోజులకు మూడు రోజులకు ఒక్కసారి లోడ్ చేయాల్సిన పరిస్థితి ఉంటే తమకు కూలి గిట్టుబాటు కావడం లేదని, ఆలా అయితే తాము పనిచేయలేమని, తాము వేరే పనులకు వెళ్లిపోతామని హమాలీలు చెప్తున్నారు. చౌటుప్పల్ మండలంలో ధాన్యం కొనుగోలు విషయంలో సివిల్ సప్లై అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని, రైతుల ఇబ్బందులను పట్టించుకోవడంలేదని సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి ఆరోపించారు. ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు, లోడింగ్, రైస్ మిల్లుల వద్ద అన్లోడింగ్, హమాలీల సమస్యలను, అదనంగా ధాన్యం తరుగు పేరుతో దోపిడీ చేస్తున్న విషయాలను సివిల్ సప్లై అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకుపోయినప్పటికీ వారు ఏమాత్రం పట్టించుకోకుండా, మిల్లర్ల కే వత్తాసు పలుకుతున్నారని, దీనిపై ఉన్నత అధికారులు వెంటనే చర్యలు తీసుకొని ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలన్నారు. లేదంటే వర్షం కురిస్తే రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం నీటి పాలవుతుందని, రైతులు పెద్ద ఎత్తున నష్టపోతారని దామోదర్ రెడ్డి తెలిపారు. అధికారులు వెంటనే ధాన్యం కొనుగోలును వేగవంతం చేయకపోతే రైతులతో కలిసి, ధాన్యం బస్తాలతో జాతీయ రహదారిని స్తంభింప చేస్తామని చింతల దామోదర్ రెడ్డి హెచ్చరించారు.

ఉపాధి హామీ పనులు చేస్తున్న మహిళపై
వార్డు సభ్యుని అసభ్య ప్రవర్తన

- ఈ ఘటనని వీడియో తీసి మరో వార్డు సభ్యునికి పంపిన ఓ మహిళ
- గ్రామంలో రెండు వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం
- భారీగా మోహరించిన పోలీస్ పోలీసులు
- పంచాయతీ పెట్టి సెటిల్మెంట్ చేసేందుకు గ్రామ పెద్దల ప్రయత్నం

అమరచింత, మే 21, (నినాదం):
ఆత్మకూరు మండలం బాలకృష్ణ పురం గ్రామంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న ఓ మహిళపై అదే గ్రామానికి చెందిన ఓ వార్డు సభ్యుడు అసభ్యంగా ప్రవర్తించిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. గత మూడు రోజుల క్రితం చెరువులో కరువు కూలీ చేస్తున్న ఓ మహిళ పట్ల గ్రామానికి చెందిన వార్డు సభ్యుడు అసభ్యంగా ప్రవర్తిస్తుండగా మరో మహిళ ఆ దృశ్యాన్ని వీడియో తీసి గ్రామానికి చెందిన మరో వార్డు సభ్యునికి పంపించడంతో ఘర్షణకు దారి తీసింది. ఇద్దరు వార్డు సభ్యులు మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. వీడియో దృశ్యాలు గ్రామంలోని ఓ గ్రూపులో చెక్కర్లు కొట్టడంతో విషయం చిలికి చిలికి గాలి వాన లాగా మారి గ్రామంలోని కొందరు రెండు గ్రూపులుగా విడిపోయారు.సదరు మహిళ భర్త ఆమెను తీవ్రంగా కొట్టడంతో రెండు గ్రూపులుగా విడిపోయి ఉత్తిరితకు దారితీసింది. విషయం తెలుసుకున్న పోలీసులు గ్రామంలో భారీగా మోహరించారు. సీఐ శివకుమార్ ఈ ఘటనపై బాధితురాలితో విచారణ జరిపినట్లుగా తెలుస్తోంది. అయితే గ్రామంలోని కొందరు పెద్దలు పంచాయతీ పెట్టి సెటిల్మెంట్ చేసుకునేందుకు ఇరు వర్గాల మధ్య సయోధ్య కుదురించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది.

ఘనంగా వడ్త్య దేవేందర్ నాయక్ జన్మదిన వేడుకలు

చింతపల్లి, మే 21 (నినాదం)
మండల కేంద్రంలో గురువారం దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్య దేవేందర్ నాయక్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించారు. మండల కేంద్రంలోని ఆదర్శ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పండ్లు పంపిణీ చేయడంతో పాటు 25 కిలోల బియ్యం సంచిని అందజేశారు. అనంతరం కురుమేడు గ్రామంలో కొనసాగుతున్న వరి ధాన్యము కొనుగోలు కేంద్రం వద్ద ఎండకు ఇబ్బందులకు గురవుతున్న రైతులు , హమాలీలకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పానుగంటి శ్రీకాంత్, చింతకుంట్ల రాకేష్, చిక్కొండ సాయిరాం, జమ్ముల శివ, ఎర్ర రాకేష్, తంగెళ్ళ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

గోపాల్ పేట, మే 21 (నినాదం)
గోపాల్ పేట మండల కేంద్రానికి చెందిన పలువురు బాధిత కుటుంబాలను వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పరామర్శించారు. గురువారం గుండె నొప్పితో మృతి చెందిన ఆర్టీసీ డ్రైవర్ చంద్రశేఖర్ మృతదేహానికి ఆయన పూల మాలలు వేసి నివాళులర్పించారు. చంద్రశేఖర్ ఉద్యోగరీత్యా ఏదైనా అవసరం ఉన్న తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని కుటుంబ సభ్యులను ఆయన సూచించారు. అదే గ్రామానికి చెందిన చెన్నూరు బుచ్చన్న పదవరోజు కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఇటీవల డీలర్ వెంకటయ్య తండ్రి మషన్న కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గోపాల్ పేట మండల మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షుడు మంద సత్యశీలారెడ్డి, పట్టణ అధ్యక్షులు శివన్న, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు

ఇంట్లో పని మనుషులతో అప్రమత్తంగా వ్యవహరించాలి

ఏసీపీ యాదగిరి రెడ్డి

మల్కాజిగిరి, మే 21(నినాదం)
నేరేడ్ మెట్ పరిధిలోని శక్తి నగర్ కాలనీలో గురువారం నేరేడ్ మెట్ సీఐ సందీప్ కుమార్ ఆధ్వర్యంలో మీ సురక్ష ప్రోగ్రాం గురించి కాలనీ వాసులతో కమ్యూనిటీ మీటింగ్ ను నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజిగిరి ఏసీపీ యాదగిరి రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఇంట్లో ఉండే పని మనుషులు, డ్రైవర్లు, కేర్ టేకర్స్ తో అప్రమత్తంగా వ్యవహరించాలని, అందర్నీ కూడా మీ సురక్షా లో ఎన్రోల్మెంట్ చేయించుకోవాలని తెలియజేశారు. కాలనీ వాసులందరికి కూడా సైబర్ క్రైమ్ పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నేరేడ్ మెట్ ఎస్సై రమేష్, కాలనీ అధ్యక్షులు నర్సింగరావు, తదితరులు పాల్గొన్నారు.

మైలార్‌దేవ్‌పల్లిలో బీజేపీ 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్'

రాజేంద్రనగర్, మే 21(నినాదం):
రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లి, కాటేదాన్ బీజేపీ పార్టీ కార్యాలయంలో డివిజన్ అధ్యక్షుడు పాండు యాదవ్ ఆధ్వర్యంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్" కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర సహ ఇంచార్జ్ పొన్న వెంకటరమణ, రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్, రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి, రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ పొన్నేమోని మల్లేష్ యాదవ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారితో కలిసి తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ా×= అనేది ఓటర్ జాబితాను సరిచేసే ఒక ప్రత్యేక తనిఖీ కార్యక్రమమని వివరించారు. దీని ద్వారా అర్హులైన, సరైన ఓటర్లకు మాత్రమే ఓటు హక్కు కల్పించే అవకాశం ఉంటుందని తెలిపారు.అర్హులకే ఓటు హక్కు: నిజమైన, సరైన ఓటర్లకు మాత్రమే ఓటు హక్కు లభిస్తుంది.బూగస్, ఫేక్ ఓట్లను పూర్తిగా అరికట్టవచ్చు. పారదర్శకమైన ఓటర్ల జాబితాతో ఎన్నికలు అత్యంత న్యాయంగా జరుగుతాయి. ఓటు హక్కు సక్రమంగా వినియోగించబడటం వల్ల ప్రజాస్వామ్య వ్యవస్థ మరింత బలపడుతుంది. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని ఒక బాధ్యతగా భావించి ముందుకు తీసుకెళ్లాలి. నియోజకవర్గంలోని ప్రతి బస్తీ, కాలనీల్లో దీనిపై విస్తృతంగా అవగాహన కల్పిస్తూ ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను విజయ వంతం చేయాలన్నారు.ఈ సందర్భంగా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియకు సంబంధించి పార్టీ శ్రేణులకు పలు కీలక సూచనలు, సలహాలు అందించారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు రావుల భాస్కర్, సంతోష్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, నవారు మురళీధర్ రెడ్డి, మధు సూదన్ రెడ్డి, బి.నర్సింహ, మజర్ భాయ్, ప్రభుదాస్, కొవ్వకుల బాబు, రామారావు, శేఖర్, ఎన్ను శంకర్ రెడ్డి, శంకర్, కుర్మయ్య, యాదగిరి, రాంబాబు, రాజు స్వామి, భూషణ్ మధు సూదన్‌లతో పాటు పార్టీ డివిజన్ ముఖ్య నాయకులు, సంఘాల కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆది హిందూ ఉద్యమ నిర్మాత మాదరి భాగ్యరెడ్డి వర్మ 138వ జయంతి వేడుకలు విజయవంతం చేయండి



అల్వాల్ , మే 21 (నినాదం)
కులరహిత సమాజం కోసం అణగారిన వర్గాలన్నీకూడా ఆది హిందువులుగా చెప్పుకోవాలని దీని ద్వారా కుల వ్యవస్థ రద్దు కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని భాగ్య రెడ్డి వర్మ పిలుపునిచ్చారని ఆది హిందూ సోషల్ సర్వీసెస్ సంస్థ నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం సాయంత్రం 6 గంటలకు హైదరాబాద్ రవీంద్ర భారతి లో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో 138 వ జయంతి వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి , కేంద్ర మంత్రి జీ కిషన్ రెడ్డి , రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మల్లు, రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ , శాసనమండలి అధ్యక్షులు గుత్తా సుఖేందర్ రెడ్డి తో పాటు రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , దామోదర రాజనర్సింహ , డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి , రాష్ట్ర సంగీత నాటక అకాడమీ చైర్మన్ ప్రొఫెసర్ అలేఖ్య, రాష్ట్ర సాంస్కృతిక శాఖ చైర్మన్ డాక్టర్ జి వి వెన్నెల , రాజ్య సభ సభ్యులు ఎం అనిల్ కుమార్ యాదవ్ , శాసనసభ్యులు నాగేందర్ , ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి, రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి శాఖ ప్రత్యేక ఐఏఎస్ అధికారి సభ్య శాలిగోష్ , ఎస్సీ అభివృద్ధి శాఖ కమిషనర్ శ్రీధర్ లు ప్రభుత్వం తరఫున ఆసరవుతారని వివరించారు. కార్యక్రమంలో ఆది హిందూ సోషల్ తరపున 2026 సంవత్సరాని గాను భాగ్యరెడ్డి వర్మ స్మారక జీవిత సాఫల్య పురస్కారం ను ప్రముఖ సంఘ సేవకులు పిఎస్ అనంతరాజుకు అందజేయనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఆది హిందూ సోషల్ లీగ్ తోపాటు అంబేద్కర్ సంఘాలు, ప్రజాసంఘాలు, రచయితలు కవులు కళాకారులు మేధావులు పెద్ద సంఖ్యలో హాజరై జయంతి వేడుకలను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు

రికార్డ్ స్థాయిలో మొక్కజొన్న కొనుగోళ్లు..
మహబూబాబాద్ జిల్లాకలెక్టర్ స్నేహాశబరీష్

డోర్నకల్ /మరిపెడ మే 21(నినాదం)
గత వారం రోజుల నుండి జిల్లాలో రికార్డు స్థాయిలో మొక్కజొన్న కొనుగోళ్ల నిర్వహణలో మహబూబాబాద్ జిల్లాలో రికార్డు స్థాయిలో జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ స్నేహాశబరీష్ తెలిపారు. జిల్లా లక్ష్యం 1,37,910 మెట్రిక్ టన్నులు కాగా, ఈరోజు వరకు మొత్తం 90,220.45 మెట్రిక్ టన్నుల మొక్కజొన్న సేకరణ జరిగింది. అందులో 84,379.25 మెట్రిక్ టన్నులు గోదాములకు తరలించబడగా, ఇంకా 5,841.20 మెట్రిక్ టన్నులు గోదాములకు తరలించడానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈరోజు 4,124.700 మెట్రిక్ టన్నుల మక్కజొన్నను, అనగా 82,494 బస్తాలను గోదాములకు తరలించటం జరిగిందని,ప్రతిరోజు 25 కేంద్రాల నుండి 300 నుండి 450 ట్రాక్టర్ల ద్వారా ధాన్యాన్ని తరలించడం కోసం ప్రత్యేకంగా కమిటీని ఏర్పాటు చేసి ప్రతి గంటకి నివేదికలు తెప్పించుకొని ఎక్కడ ఇబ్బందులు లేకుండా చూస్తున్నామ ని కలెక్టర్ తెలిపారు. ఇందుకోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి దాని ద్వారా పర్యవేక్షణ చేయడం జరుగుతుందని, తద్వారా మార్క్ ఫేడ్, రెవెన్యూ, సహకార వ్యవసాయ అన్ని విభాగాల సమన్వయంతో జిల్లా లక్ష్యాన్ని అతి త్వరలోనే పూర్తి చేయడానికి సిద్ధంగా ఉన్నామని కలెక్టర్ స్నేహాశబరీష్ తెలిపారు.

నూతన మ్యూజియంను ప్రారంభించిన గవర్నర్

భూపాలపల్లి ప్రతినిధి, మే 21(నినాదం):
కాళేశ్వరంలో 1.20 కోట్ల వ్యయంతో నిర్మించబడిన నూతన మ్యూజియంను గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల, కంచి కామకోటి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతితో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ మ్యూజియంను పరిశీలించి, అందులో ఏర్పాటు చేసిన విభిన్న శిలా సంపదను ఆసక్తిగా వీక్షించారు. ఈ మ్యూజియం చరిత్ర, సంస్కృతి, సంప్ర దాయాలను ప్రతిబింబించేలా నిర్మించబడినదని గవర్నర్ తెలిపారు. ప్రజలు, ముఖ్యంగా యువత, విద్యార్థులు ఈ మ్యూజియంను సందర్శించి శిలా సంపదపై అవగాహన పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. శిలా సంపద మ్యూజియం ఏర్పాటు చేయడం పట్ల ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, దేవాదాయ శాఖ కార్యదర్శి శైలజా రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం గవర్నర్ దంపతులకు జిల్లా యంత్రాంగం ధన్యవాదాలు తెలిపారు.

రైతులను మోసం చేస్తే సహించం :
ఎమ్మార్వో కార్యాలయం ముట్టడించిన బీజేపీ నాయకులు

పెబ్బేరు, మే 21 (నినాదం):
రైతుల ప్రధాన సమస్యగా మారిన ధాన్యం సేకరణ ప్రక్రియను తక్షణమే వేగవంతం చేయాలని, లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళనలు, ధర్నాలు చేపడతామని భారతీయ జనతా పార్టీ నాయకులు హెచ్చరించారు. బీజేపీ పట్టణ అధ్యక్షుడు క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో గురువారం మండల ఎమ్మార్వో కార్యాలయం ముట్టడి కార్యక్రమం నిర్వహించి ఎమ్మార్వోకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలులో తీవ్ర జాప్యం జరుగుతోందన్నారు. తరుగు పేరుతో రైతులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. అకాల వర్షాల కారణంగా రైతులు తీవ్ర నష్టపోయే ప్రమాదం ఉందని, ప్రభుత్వం వెంటనే స్పందించి ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. రైతులు రోజుల తరబడి కొనుగోలు కేంద్రాల వద్ద నిరీక్షిస్తున్నప్పటికీ అధికారులు సరైన చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. రైతుల కష్టార్జిత పంటను వెంటనే కొనుగోలు చేసి వారికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి రాఘవేంద్ర గౌడ్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు రంగస్వామి గౌడ్, పెబ్బేరు మండల అధ్యక్షుడు ఆడెం నాగరాజు, జిల్లా విద్యాసెల్ కన్వీనర్ నరసింహనాయుడు, ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు చింతల రామకృష్ణ, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకుడు కశిరెడ్డి వెంకట్ రామ్ రెడ్డి, జిల్లా బీజేవైఎం నాయకుడు చింతకాయల శివ, పట్టణ ప్రధాన కార్యదర్శులు సర్వేశ్వర్ గౌడ్, మోతే రాఘవేంద్ర, గోనెల అరవింద్, బాలకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శులు గోవిందు నాయుడు, శాఖాపూర్ రఘు, గంధం శివ, బలరాం, వడ్డె ప్రసాద్, వడ్డె తిరుపతయ్య, సతీష్, వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.